క్లుప్తంగా

కోతుల బెడదను నివారించాలి



ఆర్మూర్‌టౌన్: కాలనీల్లో కోతుల, కుక్కల బెడద తీవ్రంగా ఉందని మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని నివారించాలని జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంను తొలగించారు. కార్యక్రమంలో సభ్యులు మద్దూరి గణేశ్, ఎర్రభూమయ్య, కొంత రాజు, రాజ్‌కుమార్, సాయన్న, రవి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



పెర్కిట్: ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్ డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా పెర్కిట్ కేజీబీవీ పాఠశాలలో ఆదివారం విద్యార్థులతో కలిసి పీడీఎస్‌యూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించాలని గత 15 రోజులుగా సమ్మెబాటలో ఉండడం వల్ల సంబంధించిన పాఠశాలల విద్యార్థులు తరగతులకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, నిఖిల్, మమత, సాయిరాం, నవనీత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్షలు



బోధన్‌టౌన్: పట్టణంలోని విజయసాయి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో నాగయ్య హాజరై మాట్లాడారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, లయన్స్ క్లబ్‌ఆఫ్ ఆచన్‌పల్లి అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అలందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు బుచ్చిమల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, అజ్మత్ హుస్సేన్, వివసరపు గణేశ్, నరేందర్, సుంకరి గంగాధర్, ప్రదీప్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులను ఆపాలి



ఆర్మూర్‌టౌన్: ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎస్ఎంసీ నిర్వహిస్తున్న దాడులను ఆపాలని కోరుతూ అసోసియేషన్ మండల కార్యవర్గ సభ్యులు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర సలహాదారుడు షబ్బీర్ అలీలకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులను కలిసి వినతిపత్రం అందించారు. సభ్యులు సాయిలు, శ్రీనివాస్, రంజిత్, నరేందర్ గౌడ్, పవన్ తదితరులు ఉన్నారు.

ఆర్పీలపై ప్రభుత్వం చిన్నచూపు

- ఎనిమిది నెలలుగా అందని జీతాలు
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం

ఆర్మూర్‌టౌన్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్(ఆర్పీలు)లకు గత ఎనిమిది నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకాలు ప్రవేశపెట్టినా ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీల పాత్ర ఎంతో ఉంటుంది. కానీ ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తోంది. వేతనాలు రూ. 6వేలు మాత్రమే ఉండడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారుతోందని ఆర్పీలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో సుమారు 300 పైన ఆర్పీలు మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 39 మంది ఆర్పీలు విధులు నిర్వహిస్తున్నారు. ఆర్పీలు సమైక్య సంఘాల పుస్తక నిర్వహణతో పాటు సమావేశాలు నిర్వహిస్తూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నారు. ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలు నిర్వహించి సమగ్రంగా పూర్తి చేసి సమాచారం అందిస్తున్నారు. కానీ ఆర్పీలకు గుర్తింపు లేదని, శ్రమకు తగిన ఫలితం లేదని వాపోతున్నారు. ఆర్పీల డిమాండ్ల పరిష్కారానికి ఈనెల 11న హైదరాబాద్‌లోని మెప్మా ఎండీ కార్యాలయ ముట్టడికి కార్యాచరణ రూపొందించగా దానిని అధికారులు అడ్డుకున్నారు.



హైదరాబాద్‌కు వెళ్లకుండా ఆర్పీలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం(ఫైల్)

ఆర్పీల డిమాండ్లివే..

- వీవోఏ మాదిరిగా ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధుల నుంచి గౌరవ వేతనం అందించాలి.
- పీఆర్సీని అమలు చేసి కనీస వేతనం రూ. 20వేలు అందించాలి.
- గుర్తింపు కార్డుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్‌కోడ్ అమలు చేసి జాబ్‌చార్ట్‌ను విడుదల చేయాలి.
- ఆర్పీలు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 10 లక్షల బీమా కల్పించాలి.
- మూడు నెలలకోసారి ఈసీల తీర్మానం రద్దు చేయాలి.

వీవోఏల మాదిరి వేతనం అందించాలి



మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలకు వీవోఏలా మాదిరిగా వేతనాలు అందించాలి. ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలు నిర్వహించి పూర్తి సమాచారం అందిస్తున్నాం. ఆర్పీలను గుర్తించాలి.
– అరుణ, మెప్మా యూనియన్ అధ్యక్షురాలు, ఆర్మూర్

రూ. 20వేల వేతనం ఇవ్వాలి



మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలకు శ్రమకు తగ్గ గౌరవితనం రూ. 20వేలు ఇవ్వాలి. మహిళా సంఘాల బలోపేతం చేస్తూ వారి ఆర్థిక అర్థిక అభివృద్ధికి కృషిచేస్తున్నాం. ప్రభుత్వం ఆర్పీలను గుర్తి వెంటనే వేతనాలు విడుదల చేయాలి.
– మహిపాల్, ఆర్పీ, ఆర్మూర్

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నందిపేట్: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నందిపేట మండల కేంద్రంలోని రైతుభవనంలో ఉమ్మడి నందిపేట మండలాలకు చెందిన 96 మంది కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని లక్కంపల్లి సెజ్ భూముల్లో ఉపాధి కల్పించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో నందిపేట తహసీల్దార్ ఆనంద్‌కుమార్, డొంకేశ్వర్ తహసీల్దార్ నరేశ్, డిప్యూటీ తహసీల్దార్ వసంతరావు, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి రాజు, పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, ఆరుట్ల రమేశ్, గాండ్ల నర్సా గౌడ్, నాగసురేశ్, సురేందర్, పటేళ్ల రాజు, గంధం గంగాధర్, గోజూరు నరేందర్, అన్నారం సంజీవ్, కోయినూర్ అనిల్, నాగతారక్, హరీశ్‌గౌడ్, తొండకూర్ ముత్యం, గాదె రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేటితో నిజాంషుగర్స్ లేఆఫ్‌కు తొమ్మిదేళ్లు పూర్తి

బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్(ఎన్‌డీఎస్ఎల్) బోధన్, ముత్యంపేట(జగిత్యాల) ముంబోజిపల్లి(మెదక్) యూనిట్లను 2015డిసెంబర్23న ఫ్యాక్టరీ యాజమాన్యం లేఆఫ్ ప్రకటించి మూసివేసింది. సోమవారం ఫ్యాక్టరీ లేఆఫ్‌కు తొమ్మిదేళ్లు పూర్తయ్యాయి. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చెరుకు రైతులు, కార్మికులు, రాజకీయ పక్షాలు, నిజాం షుగర్స్ రక్షణ కమిటీ సుదీర్ఘకాలంగా అనేక రూపాల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. లేఆఫ్ నాటి తదనంతరం ఫ్యాక్టరీ భవితపై కీలకమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించి పూర్వవైభవం తెస్తామని హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు.

ఫ్యాక్టరీ పునరుద్ధరణకు..

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూతపడిన ఫ్యాక్టరీల పునరుద్ధరణకు కసరత్తు చేస్తోంది. ఫ్యాక్టరీ యాజమాన్యానికి సంబంధించిన బ్యాంక్ బకాయిలు రూ.190 కోట్లు విడతల వారిగా చెల్లించింది. షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు చర్యలకు చేపడుతోంది. ప్రభుత్వం కమిటీని నియమించింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ రైతులను చెరుకు సాగుకు ముందుకు రావాలని, ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని స్పష్టత ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు షుగర్ ఫ్యాక్టరీకి మంచి రోజులు రాబోతున్నాయనే ఆశతో రైతులు, కార్మికులు ఎదురు చూస్తున్నారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో మెరిసిన రతన్‌వీర్

పెర్కిట్: పెర్కిట్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థి రతన్‌వీర్ మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో మోడల్ స్కూల్ సొసైటీ విభాగంలో రతన్‌వీర్ ప్రథమ స్థానంలో నిలిచాడు. కార్యక్రమానికి ఎమ్మెల్సీలు కూర రఘోత్తం రెడ్డి, అలుగుబెల్లి నర్సి రెడ్డి, ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర స్థాయిలో ప్రథమ సాథనంలో నిలిచిన రతన్‌వీర్‌ను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. రతన్‌వీర్ మోడల్ స్కూల్ సొసైటీ విభాగంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంపై ప్రిన్సిపాల్ శ్యామ్, ఉపాధ్యాయులు నందాల లక్ష్మీకాంత్, ఆథెర్, సత్యం, రవి, వందన, అప్పారావు సంతోషం వ్యక్తం చేశారు.



రతన్‌వీర్‌కు జ్ఞాపికతో సన్మానిస్తున్న అతిథులు

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



పోచంపాడ్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు



రెంజల్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బాల్కొండ: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మెండోరా మండల అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మెండోరా మండలం పోచంపాడ్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బర్తరఫ్ చేయాలన్నారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దొన్‌పాల్ గంగాధర్, తలారి గంగాధర్, సంజీవ్ థామస్, కమలాకర్, మిస్బావొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

రెంజల్: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను మాలమహానాడు నాయకులు ఆదివారం రెంజల్‌లో దహనం చేశారు. హోంమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, నాయకులు సాయిలు, రవి, దేవరాజు, అబ్బయ్య, కిరణ్, ఆనంద్‌కుమార్, ప్రభాకర్, రాజశేఖర్, ప్రసాద్, పోతరాజు మదన్, గంగాధర్, మహేందర్, శివకుమార్, రమేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: మండల కేంద్రంలో కేంద్రమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ, మాలమహానాడు నాయకులు దహనం చేశారు. పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, రాజు, రాజ్‌మల్లయ్య, హరీఫ్, నాయకులు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..



వేల్పూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

వేల్పూర్‌లో..

వేల్పూర్: అంబేడ్కర్‌ను కించపరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వేల్పూర్ మండల అంబేడ్కర్ యూత్ నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి ప్రభాకర్, బాబూరావు, అశోక్, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకా, పీవీరావుకు ఘన నివాళి



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న సభ్యులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మాల సంఘాల జేఏసీ ఆర్మూర్ డివిజన్ నాయకులు, సభ్యులు ఆదివారం మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు, తెలంగాణ పోరాట యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ కోచైర్మన్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ.. మాల సామాజిక వర్గ అస్తిత్వం, ఆత్మగౌరవం, ఐక్యత, అభివృద్ధికి పీవీ రావు, కాకా వెంకటస్వామి వారి జీవితాలను దారబోశారని, యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు పింజ పెద్ద భోజన్న, షెట్పల్లి నారాయణ, పులి సాయిరాం, నగసేన్, అగ్గు క్రాంతి, పింజ భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



రుద్రూర్ ఫుడ్ సైన్స్ కళాశాలలో..

ఫుడ్ సైన్స్ కళాశాలలో..

రుద్రూర్: ఆహార శాస్త్ర, సాంకేతిక కళాశాలలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి, అసోసియేట్ డీన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో గడ్డం వెంకటస్వామి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన వేల్పూర్ ఎస్సై



వేల్పూర్: మండల నూతన ఎస్సైగా నియమితులైన సంజీవ్ ఆదివారం విధుల్లో చేరారు. ఇది వరకు పనిచేసిన ఎస్సై నాగ్‌నాథ్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన విషయం విధితమే. దీంతో నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న సంజీవ్‌ను వేల్పూర్ ఎస్సైగా ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ నియమించారు.

సీఎంకు ఫిర్యాదు

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డికి సభ్యుడు కోనేరు సాయికుమార్ ఫిర్యాదు చేశారు. ఈనెల 17న రాసిన లేఖకు సీఎంవో కార్యాలయం స్పందించింది. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి రిఫర్ చేసింది. వాస్తవాలు తెలుసుకోవాలని సీఎంవో కార్యాలయం సూచించింది. ఈ మేరకు సీఎంవో కార్యాలయం కోనేరు సాయికుమార్‌కు మెయిల్ పంపింది.

ఆర్థికసాయం అందజేత

బోధన్‌రూరల్: మండలంలోని మినార్‌పల్లి గ్రామంలో ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న డంగు రాజమణి కుటుంబానికి శ్రీలక్ష్మీ చే యూత సేవా సమితి సభ్యులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యం అందించారు. సేవా సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, లక్ష్మణ్, శ్యాం కుమార్, అశోక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మిస్‌యూ (తెలుగు) - 11.00, 7.30 10.20 పని (తెలుగు) -1.50 ఫియర్- 4.55
స్క్రీన్-2 –	పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-4–	పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-1.30,7.00
స్క్రీన్-2	పుష్ప-2-11.00,4.30, 10.00
స్క్రీన్-3	మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.50,10.30



పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10,9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,520		

– నిజామాబాద్ బిజినెస్

ఆధ్యాత్మికం..

ఊట్‌పల్లిలో మల్లన్న స్వామి కల్యాణం



బోధన్‌రూరల్: మండలంలోని ఊట్‌పల్లిలో శ్రీపద్మావతి మల్లన్న స్వామి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పోతరాజుల నత్యాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నదానం చేశారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాణాకలాన్‌లో..

ఎడపల్లి: మండలంలోని తాణాకలాన్ సమీపంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది డిసెంబర్ నెల ప్రారంభం నుంచి ఏడు వారాల పాటు షష్టి వారోత్సవాలు నిర్వహించడం గ్రామస్తుల ఆనవాయితీ. ఇందులో భాగంగా 4వ ఆదివారం కావడంతో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ధర్మోరాలో విగ్రహ ప్రతిష్ఠాపన

మాక్లూర్: మండలంలోని ధర్మోరా వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం రామ మందిరంలో ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. మరో ఆలయంలో నాగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్, మాక్లూర్ విండో చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ దయాకర్ రావు, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, పార్టీ ఆర్మూర్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, భరత్, విఠల్ పాల్గొన్నారు.



వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవాలు



నవీపేట: మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆదివారం ఆరట్టు ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. రథంపై స్వామి వారి ఉత్సవ ప్రతిమ నుంచి ఊరేగింపు చేపట్టారు. భక్తి పాటలకు అయ్యప్ప స్వాములు నత్యాలు చేశారు. దర్యాపూర్ చెరువులో ఉత్సవ విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

వర్నిలో..

వర్ని: మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఆదివారం ఆరట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులో ఉన్న అయ్యప్ప ఆలయం నుంచి శోభాయాత్రగా అయ్యప్ప విగ్రహాన్ని తీసుకొచ్చి గ్రామ ప్రధాన వీధుల గుండా ఆరట్టు చేపట్టారు. అయ్యప్ప స్వాములు, భక్తులు భక్తి పాటలతో నత్యాలు చేస్తూ కోలాటం ఆడారు.

ఘనంగా మల్లన్న జాతర



పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కండె రాయుడు మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. ఆలూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం డప్పు వాయిద్యాలతో ఆలయం చుట్టూ నిర్వహించిన రథోత్సవం కన్నుల పండువగా సాగింది. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మల్లన్న స్వామిని దర్శించుకుని పూజలు చేశఋరు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.

నేటి నుంచి ఆలయ వార్షికోత్సవం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని శివసాయి మందిరం 12వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. నిత్యం సాయి పారాయణం, పూజలు ఉంటాయన్నారు. భక్తులకు అన్నదానం ఉంటుందని అన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.